క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకుడు గుర్జాల మహేష్‌రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, బుర్రి శ్రీశైలం, బత్తుల వెంకటేశం, బద్దుల ఉమారమేష్, ఆమేర్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈనెల 17,18,19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి పట్టణం లో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్ జానీ, దుర్గాప్రసాద్ , ప్రణయ్ , సజన్, పవన్, సాయి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివశంకర్

ఆలేరురూరల్ : యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాంద్రాజు శివశంకర్‌ను నియమిస్తూ శుక్రవారం యువజన జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎలుగండ్ల సుధాకర్ నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రె అజయ్, ఉట్కూరి సురేష్, చిన్నం రాజు, సందప్, రమేష్, సాయిరాం, వరప్రసాద్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : యూత్ కాంగ్రెస్ మండల నూతన కమిటీని శుక్రవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మల్లేబోయిన రఘుయాదవ్, ధారవత్ రాందాస్ నాయక్, కొలిపాక మురళి, ప్రధాన కార్యదర్శులుగా ఈదులకంటి శ్రీనివాస్ రెడ్డి, చీర ప్రశాంత్, బుడుమ రాజు, ఉద్దేమర్రి మధు, మాదిరెడ్డి కొండల్ రెడ్డి, ముదుగుల కుమార్, కార్యదర్శులుగా మాడావత్ ప్రకాష్, ఘంట సామ్యూల్, కత్తి సాయి, పేరబోయిన షానూర్, ఎరుకలి శంకర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దేశెట్టి చంద్రశేఖర్, బొబ్బల నర్సారెడ్డి,నాగరాజు,కరుణాకర్, ప్రేమ్, మురళి, నాగేష్, శివ, నరసింహ, శ్రీశైలం పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

మోత్కూరు : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట పానుగుల్ల రమేష్, ప్రభాకర్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

తుర్కపల్లి : మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తునికోజు అశోక్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు కందుకూరి నరేష్, నాయకులు ఉదయ్‌రెడ్డి, కొడపాక రాములు, వేముల ధశరధ దత్తాయపల్లి గ్రామం నుండి బీజేపీ యూత్ అధ్యక్షుడు ఆరే శేఖర్, నవీన్‌తో పాటు పలువురు నాయకులు శుక్రవారం టీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ధనావత్ శంకర్ నాయక్, భాస్కర్‌నాయక్, ఎంపీటీసీలు మోహన్‌బాబునాయక్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, మ ల్లేశం, ఐలయ్య, మల్లేశ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

భువనగిరి : భువనగిరి నియోజకర్గం నుంచి వైఎస్సార్‌టీపీ తరపున పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహర్ శుక్రవారం ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు తన దరఖాస్తును అందజేశారు.

వలిగొండ : వచ్చే ఎన్నికల్లో వైఎస్సాఆర్‌టీపీ తరపున భువనగిరిలో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన కొకుంట్ల రాజశేఖర్ రెడ్డి శుక్రవారం దరకాస్తు చేసుకున్నారు కార్యక్రమంలో కరకాల రమేష్, వెంకటేష్ , భాస్కర్, అఖిల్ సందీప్ ,భాస్కర్ పాల్గొన్నారు.

తాళం తీసి ఇంట్లో చోరీ

సంస్థాన్ నారాయణపురం : ఓ ఇంటికి వేసిన తాళం తీసి చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని శేరిగూడెంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దోసరి హజిత రోజు మాదిరిగా తన ఇంటికి తాళం వేసి తాళం చేవిని కిటికిలో పెట్టి వ్యవసాయ పనులకు వెళ్లింది. ఇది గమనించిన గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి ఇంటి తాళం తీసి ఇంట్లో ఉన్న 25గ్రాముల బంగారం చోరీ చేశాడు. చోరీని గుర్తించిన హజిత వెంటనే శ్రీనివాస్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడు శ్రీనివాస్‌రెడ్డిని పట్టుకొని, బంగారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● డీసీపీ రాజేష్ చంద్ర

భువనగిరి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ జోనల్‌లెవల్ స్పోర్ట్స్‌ మీట్‌ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడిన ప్రతిసారి గెలుపునకు నాందిగా భావించి మళ్లీ ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారుల్లో గురుకుల పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులే ఎక్కువగా ఉంటారన్నారు. అనంతరం జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రతి ఒక్కరూ మనుగడ సాగించడమే కష్టంగా ఉండేదని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ ఒలింపిక్స్, సొసైటీ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, అర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్ జెండాలను ఎగరవేశారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల యాదాద్రి రీజియన్ కో ఆర్డినేటర్ రజని, కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాం శ్రీనివాస్, మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న డీసీపీ రాజేష్ చంద్ర



క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డీసీపీ రాజేష్ చంద్ర, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

తొలి రోజు విజేతలు వీరే..

మొదటి రోజు అథ్లెటిక్స్ క్రీడా అంశాలలోని అండర్ -17 కేటగిరిలో 5వేల మీటర్ల పరుగు పందెం విభాగంలో గోపిచంద్(మిర్యాలగూడ) ప్రథమ, ఎం. సర్దార్(నకిరేకల్) ద్వితీయ స్థానం, ఎం శ్రీకాంత్(స్టేషన్ ఘనపూర్) తృతీయ, అండర్-19 విభాగంలో ఎల్ గోపిచంద్(రాజాపేట) ప్రథమ స్థానం, వంశీ(తిప్పర్తి) ద్వితీయ, బుచ్చిబాబు(అనుముల) తృతీయ స్థానాన్ని సాధించారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దామెర గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు బత్తుల శ్రీహరి, కడగంచి వెంకటేష్, మేకల దేవేందర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, రాజిరెడ్డి, ఎర్ర విక్రమ్, నిమ్మల నాగరాజు, ఏనుగు రవీందర్‌రెడ్డి, దోర్నాల శ్రీనివాస్, నర్సిరెడ్డి, నర్సింహ, వెంకట్, శేఖర్, చంద్రకళ, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

బీఆర్‌ఎస్‌కు ఆరు గ్యారంటీ స్కీంల భయం పట్టుకుంది

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంల భయం పట్టుకుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం తుర్కపల్లి మండలం వెంకటపురం, దత్తాయపల్లి, ఆలేరు మండలం పటేల్‌గూడెంకు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణతో బీఆర్‌ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. ఆలేరు గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగురవేసి, అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

రామన్నపేట : ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలో భాలకు లోను కాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని నకిరేకల్ రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇంద్రపాలనగరంలోని పోలింగ్‌కేంద్రాలు, నియోజకవర్గ సరిహద్దును పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమయ్యే విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి ఫ్యాన్లు అమర్చాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతీరోజు వాహనాలను తనిఖీ చేపట్టాలని సూచించారు. ఓటరు ఈ నెల 31వ తేదీలోగా ఓటరు నమోదు అవకాశం ఉందని తెలిపారు. ఆయనవెంట తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓగా గాదె జలేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రసూల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గుండాల : మండల కేంద్రంలోని 260, 261, 262 పోలింగ్ బూత్‌లను శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వృద్ధుల కోసం పోలింగ్ బూత్‌ల ముందు ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ఇంద్రపాలనగరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పాటిల్ హేమంత్ కేశవ్

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 54, 56, 56 పోలింగ్ బూత్‌లను శుక్రవారం తహసీల్దార్ శేషగిరి రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విల్స్, ర్యాంప్, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇండోర్ స్టేడియం, తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం అడిషనల్ డీసీపీ రవికుమార్ పరిశీలించారు. ఇండోర్ స్టేడియంలో ఉంచిన ఈ వీఎంలను తనిఖీ చేశారు. బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏసీపి శివరాంరెడ్డి, ఎస్సై వెంకటశ్రీను, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

● బీజేపీ ఏపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు

యాదగిరిగుట్ట: కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం బీజేపీ ముఖ్య కార్యకర్తలు, శక్తి కేంద్రాలు, బూత్ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, సూధగాని హరిశంకర్‌గౌడ్, పట్టణ, మండల అధ్యక్షుడు భువనగిరి శ్యాంసుందర్, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, రాఘవుల నరేందర్, తిరుమల కృష్ణ, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని కర్నాటి గార్డెన్స్ ఫంక్షన్‌హాలులో బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తన మాటల గారడీతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్‌ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండూ కుటుంబ పార్టీలే అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటవుతాయన్నారు. మోదీ చేస్తున్న అభివృద్ధిని, బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ధనుంజయ్య, పాశం భాస్కర్, ఎన్నం శివకుమార్, గూడురు నర్సోత్తమరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు మేకల చొక్కారెడ్డి, దోర్నాల సత్యనారాయణ, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నల్ల నర్సింగ్‌రావు, కార్యదర్శి చింతల రామకృష్ణ, అసెంబ్లీ కోకన్వీనర్ రాచకొండ కృష్ణ, మహిళామోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, జిల్లా అధికార ప్రతినిధి కొంతం శంకర్, కిసాన్‌మోర్చ జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి, రచ్చ సత్యనారాయణ, రచ్చ శేఖర్, వలందాస్ మహేందర్, పల్లెకాడి బస్వయ్య, వినయ్‌చారి, సాహేశ్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న సోము వీర్రాజు

గెలుపే ధ్యేయంగా పని చేయాలి

వలిగొండ : భువనగిరిలో బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముసుగులో కేసీఆర్ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, పాశం భాస్కర్ సీఎస్ రెడ్డి, నర్ల నర్సింగ్, ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, సుధాకర్, దంతూరి సత్తయ్య, కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, షీలోజు శ్రీరాములు, శ్రీనివాస్, కనతల అశోక్ రెడ్డి, రాములు, ఉప సర్పంచ్ మైసోల్ల మత్స్యగిరి, అనిల్ కుమార్, వెలిమినేటి వెంకటేష్, ఆనంద్, వెంకటేష్, పోలు నాగయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాహనాల తనిఖీలు



అడ్డగూడూరు : చౌల్లరామారం స్టేజ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



మోత్కూరు : అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ పరిశీలిస్తున్న ఏసీపీ మొగిలయ్య

ఆత్మకూరు(ఎం): ఎన్నికల కోడ్ అమలు ఉన్న నేపథ్యంలో పోలీసులు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందం అధికారులు అడుగడుగునా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం మండల పరిధి కప్రాయపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద మోత్కూరు వైపు, రాయిగిరి వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, ఎస్ఎస్‌టీ స్కాడ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష నగదు పట్టివేత

అడ్డగూడూరు : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న శుక్రవారం పోలీసులు ,ఎఫ్ఎస్‌టీ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామ శివారులో తొర్రూర్-హైద్రాబాద్ ప్రధాన రోడ్డుపై వెళ్తున్న వర్ధన్నపేటకు చెందిన గొర్రెల వ్యాపారి బైకాని కుమార స్వామి వద్ద రూ. 1లక్ష నగదు పట్టుకున్నారు. నగదు కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేనందున నగదు సీజ్ చేసినట్లు ఎస్ ఐ నాగరాజు తెలిపారు.

రూ.78వేలు..

ఆలేరురూరల్ : ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆలేరు పట్టణం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. జనగాం జిల్లా బచ్చనపేటకు చెందిన గుంటుపల్లి పరమేశ్వర్ వద్ద రూ.78వేల నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై వెంకటశ్రీను తెలిపారు.

అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ పరిశీలన

మోత్కూర్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కురు మండలం పాడిచేడు, నల్గొండ జిల్లా అమ్మనబోలు మండల కేంద్రం శివారు మధ్య గల బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్టును శుక్రవారం చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్ఐ ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా



మోత్కూరు : సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీపీ రచ్చ కల్పన



అడ్డగూడూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

మోత్కూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చేయకుండా, చర్చలు జరుపకుండా సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, రాగిబావి, అనాజిపురం గ్రామాల సర్పంచ్‌లు రాంపాక నాగయ్య, ఉప్పల లక్ష్మి, సీడీపీఓ జోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ, వైద్యాధికారి హేమంత్‌కుమార్, ఏఈలు వెంకటేష్, శ్రీనివాస్, ఎంపీఓ రవూఫ్‌అలీ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దర్శనాల అంజయ్య అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్ర కటించారు. సమావేశంలో తహసీల్దార్ శేషగిరిరావు , ఎంపీడీఓ చంద్రమౌళి పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై దాడులు

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో గల బెల్ట్‌షాపులపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. రూ. 3,500 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.

రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ఆలేరురూరల్ : నల్లగొండలో జరిగిన ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ బాలికల అండర్-19 సెలక్షన్స్‌లో ఆలేరు వీఆర్ కళాశాలకు చెందిన చిట్టిమల్ల సంధ్య పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వీఆర్ కళాశాల ప్రిన్సిపల్ అయ్యప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో సదాశివపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.

11 మంది బైండోవర్

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రా మానికి చెందిన 11 మందిని తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎదుట బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికలు, దసరా ఉత్సవాల్లో జరిగిన కేసులను దృష్టిలో ఉంచుకుని బైండోవర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల యజమానుల ధర్నా

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామ శివారులో గల డ్రీమ్ సిటీ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు శుక్రవారం ధర్నా చేశారు. ధరణిలో ప్లాట్ల యజమానుల భూమి రైతుల పేరున చూపిస్తుండడంతో ఆందోళనకు గురయ్యారు. ధరణిలో రైతుల పేర్లు తొలగించాలని డ్రీమ్ సిటీ వెంచర్ వద్ద, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఆధారాలతో కూడిన ధ్రువపత్రాలను తహసీల్దార్‌కు అందజేశారు.

బీసీ విజయభేరి సభకు తరలిరావాలి

బీబీనగర్: భువనగిరి అసెంబ్లీ టికెట్‌ను బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న భువనగిరిలో నిర్వహించ తలపెట్టిన బీసీ విజయ భేరి సభకు కార్యకర్తలు తరలిరావాలని కాంగ్రెస్ నాయకుడు పంజాల రామాంజేయులుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌లు మద్దతు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిట్లా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ బీసీలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. శివరాజ్‌గౌడ్ మాట్లాడుతూ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి రాజకీయ పరిపక్వత లేదన్నారు. బీసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వకుంటే జిట్టా బాలకృష్ణారెడ్డికి టికెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రమోద్‌కుమార్, శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, యుగేంధర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిట్టా బాలకృష్ణా రెడ్డి, రామాంజనేయులు, శివరాజ్‌గౌడ్

మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

భువనగిరిటౌన్ : మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల్లో బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. .అనంతరం ఆ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలిగా దండు శాంతమ్మ, అధ్యక్షురాలిగా మరి పెళ్లి రాజమణి, ప్రధాన కార్యదర్శిగా దిండిగల్ రమణను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, భువనగిరి మండల కమిటీ సభ్యులు రాములు, రాజమణి పలువురు నాయకులు తదిరతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబిత

కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 18, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల ధనేష్‌కుమార్, శంకరయ్య, అన్నెమోని గోవిందరాజు, పల్చం రాములు, బొబ్బిళ్ల శ్రీరాములు, పాశం రామరాజు, బొబ్బిళ్ల కాశేశ్వర్, రాజేందర్, అన్నెమోని చంద్రయ్య, వెంకటేష్, యాట ముత్యాలు, వెంకట్, శివశంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చౌటుప్పల్ : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్, ట్రాఫిక్ సీఐ సైదులు అన్నారు. యశోద, ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో సమకూర్చిన బారీ కేడ్లను శుక్రవారం జాతీయ రహదారిపై గల పలు జంక్షన్‌ల వద్ద ఏర్పాటు చేశారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన కొసన స్వామి యాదవ్ మృతి చెందారు. శుక్రవారం శ్రీ కృష్ణ యాదవ సంఘం తరుపున మృతుడి కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, ఎంపీపీ నరాల నరాల నిర్మల వెంకట్ స్వామి యాదవ్, శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, మేకల బాలకృష్ణ యాదవ్, చుక్కల శంకర్ యాదవ్, కొండల్ యాదవ్, సీత రాజు యాదవ్, బసవయ్య యాదవ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన పిన్నపురాళ్ల ముత్తమ్మ ఇటీవల మృతిచెందింది. శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పారిశ్రామిక వేత్త చేగూరి మల్లేశం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చేగూరి యాదయ్య, అజయ్, పరమేశ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, విద్యార్థినులు



భువనగిరి : జాగృతి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. అమ్మాయిల ఆటపాటలతో విద్యాసంస్థలు కోలాహలంగా మారాయి.

– సాక్షి నెట్‌వర్క్



రామన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



రామన్నపేట : బతుకమ్మలతో కృష్ణవేణి హైస్కూల్ ఉపాధ్యాయినులు